# బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మితే ఆగమే

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



ఇచ్చోడ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

ఇచ్చోడ, నవంబర్ 27 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే రాష్ట్రం ఆగమవుతుందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వచ్చి తర్వాత మాయం అయ్యేవారు కావాలా? ఎల్లప్పుడు మీతో ఉండే నేను కావాలా? ఒకసారి ఆలోచించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రైతుబంధు రూ.16వేలు, ఆసరా పింఛన్ పెంపు, మహిళలకు రూ.3 వేల జీవన భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్ రెడ్డి, ఎంపీటీసీలు సుభాష్, పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణకుమార్, శ్రీనివాస్, పాండు పాల్గొన్నారు.

### జాదవ్ అనిల్‌కు జనాదరణ

భీంపూర్, నవంబర్27: బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు భీంపూర్ మండలంలోని 26 పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో జనాదరణ కనిపిస్తున్నది. ఆదివారం రాత్రి అంతర్గాంలో ఆయనకు సర్పంచ్ బక్కి లలిత కుటుంబం గజమాల వేశారు. అలాగే సర్పంచ్ కుమారుడు బక్కి కపిల్‌యాదవ్.. సీఎంగా కేసీఆర్ , ఎమ్మెల్యేగా అనిల్‌జాదవ్ ప్రమాణ స్వీకారం చేసేవరకు పాదరక్షణలు ధరించనని ప్రతిజ్ఞ చేశాడు . సరిహద్దు కరంజి(టీ)లో యువ కొత్త ఓటర్లు తాము జాదవ్ అనిల్‌కే ఓటేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు బక్కి సురేందర్, గడ్డం లస్మన్న, నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.



భీంపూర్ :అంతర్గాంలో జాదవ్ అనిల్‌కు గజమాల వేస్తున్న సర్పంచ్ కుటుంబం

# బోథ్‌లో పోలింగ్‌కు ముమ్మర ఏర్పాట్లు

బోథ్, నవంబర్ 27 : బోథ్ నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, సిరికొండ, గుడిహత్నూర్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాలను 35 రూట్లుగా విభజించినట్లు పేర్కొన్నారు. ఒక్కో రూట్‌కు సెక్టోరల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. తొమ్మిది మండలాల పరిధిలోని 302 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధుల కోసం ప్రొసైడింగ్ ఆఫీసర్, ఏపీవో, ఓపీవోలను కలిపి 1800 మందిని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీవో, ఏపీవో, ఇద్దరు ఓపీవోలు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఇతర జిల్లాలు, నియోజకవర్గాల నుంచి వచ్చిన ఉద్యోగులకు బుధవారం రోజున పోలింగ్ కేంద్రాలను కేటాయిస్తామన్నారు.

### సెక్టోరల్ అధికారులకు వాహనాలు సిద్ధం...

బోథ్ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలకు కేటాయించిన సెక్టోరల్ అధికారులకు సోమవారం వాహనాలను సిద్ధంగా ఉంచారు. 302 పోలింగ్ కేంద్రాలకు గాను 35 మంది సెక్టోరల్ అధికారులను ఏర్పాటు చేశారు. వీరు ఒక రోజు ముందుగానే తమకు కేటాయించిన రూట్లను సందర్శించనున్నారు. ఆయా రూట్లలో, పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే వెంటనే సమాచారం అందించాలని పీవో ఆదేశాలు జారీ చేశారు.



బోథ్‌లో ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, నాయకులు



సొనాల: సాకెర గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ జమున-రాజేశ్వర్

# గులాబీ జెండా.. పేదలకు అండ

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ప్రగతిని చూసి ఓటెయ్యాలని పిలుపు

బోథ్, నవంబర్ 27 : ఎన్నికల ప్రచారంలో గులాబీ దళం జోరు పెంచింది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపునకు బాటలు వేస్తాయని బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. ఇంటింటి ప్రచారంలో కారు దూసుకెళ్తున్నది. గులాబీ జెండానే పేదలకు అండగా ఉంటుందని వివరిస్తున్నారు. సోమవారం బోథ్‌లోని భగత్‌సింగ్‌కాలనీ, చైతన్యకాలనీ, హరిజనవాడ, మైసమ్మకాలనీ, మార్కెట్ రోడ్డు, మరాఠీవాడల్లో పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న పోలింగ్ రోజు బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు మల్లెపూల సుభాష్, బొడ్డు శ్రీనివాస్, సత్యనారాయణ, ఇఫ్తేకర్, ముబిన్, రాకేశ్, రవి, మల్లేశ్, రఫీ, సలీం, ద్యాగల నారాయణ, సురేందర్, రాజ్‌కుమార్, నిఖిల్, ఆడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. కన్నుగుట్ట, కౌఠ (బీ), ధన్నూర్(బీ), పొచ్చెర, కుచులాపూర్ గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. నాయకులు పాల్గొన్నారు.

### జల్దాలో ఇంటింటి ప్రచారం..

ఇచ్చోడ, నవంబర్ 27 : మండలంలోని జల్దా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు ప్రభుత్వ అభివృద్ధి, పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు నందకిశోర్, సాయినాథ్, గాడ్గె సాయి, ప్రసాద్, గబ్బర్‌సింగ్, రాజశేఖర్ పాల్గొన్నారు.



ఇచ్చోడ: జల్దా గ్రామంలో ఈవీఎం గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### రైతుబంధు ఆపింది కాంగ్రెసే

భీంపూర్, నవంబర్ 28 : రైతుబంధు ఆపింది కాంగ్రెసేనని జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. మండలంలోని కొజ్జన్‌గూడ ,గుబిడి ,టేకిడిరాంపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. రైతులు, పేదల ప్రగతి ఓర్వలేని పార్టీలు ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, సర్పంచ్‌లు నిమ్మ వేణు యాదవ్, బక్కి అజయ్, కృష్ణ, కుడిమెత రేఖ, ఎల్చుల ప్రతాప్‌యాదవ్, నైనతాబాయి, నాయకులు నరేందర్‌యాదవ్, ఆకటి నరేందర్‌రెడ్డి , ఎం కల్చాప్‌యాదవ్, రెడ్డి రమేశ్, దేవన్న, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, మార్సెట్టి అనిల్, కపిల్, ముకుంద సంతోష్, షేక్ అఫ్రోజ్, గంగారాం, వినోద్ పాల్గొన్నారు.

### సొనాల మండలంలో..

సొనాల, నవంబర్27: సొనాల మండలంలోని సాకెర, చింతల్‌బోరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జమున-రాజేశ్వర్, సర్పంచ్ బుర్కె రాందాస్, ఉప సర్పంచ్ సోమనాథ్, ఎంపీటీసీ సునీత-రోహిదాస్, నాయకులు భీంరావ్, రాయలు, నానాజీ, రాంచందర్, వంశీ, బిక్కు, భారత్, ప్రకాశ్, ముండే ఈశ్వర్, సత్యనారాయణ, సంతోష్, వినోద్, నాగ్‌నాథ్, విష్ణు, రాము, గణేశ్, విజయ్, రాజేందర్ పాల్గొన్నారు.

### మహాదేవుని ఆలయంలో పూజలు



బజార్‌హత్నూర్: మహాదేవుని ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

బజార్‌హత్నూర్, నవంబర్ 27 : మండల కేంద్రంలోని మహాదేవుని ఆలయంలో తమ అభిమాన నాయకుడు బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ భారీ మెజార్టీతో గెలుపొందాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిల్కూరి భూమయ్యనాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని దేగామ, మోహద, బజార్‌హత్నూర్, ఎస్సాపూర్, గిర్నూర్, మోర్కండి గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చట్ల ఉత్తమ్, డబ్బుల శేఖర్, యోగి, ఉపేందర్, చట్ల తరుణ్, ప్రేమ్‌దాస్, చైతన్య, వినోద్, భోజన్న పాల్గొన్నారు.

### ఖోడద్ గ్రామంలో..


తాంసి(తలమడుగు), నవంబర్ 27 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో సర్పంచ్ సాకి ఆనంద్‌రావ్, నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, కేతిరెడ్డి నారాయణ రెడ్డి, తాటికొండ గంగాధర్, పసుపుల వెంకటేశ్, గంగన్న, ప్రణీత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

### గిరిగామ గ్రామంలో..

తాంసి, నవంబర్ 27: మండలంలోని గిరిగామ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్, నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మద్దతుగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్, బీఆర్ఎస్ నాయకులు గంగారాం, ఉత్తమ్ రజబల్లి, తులసీరామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుబిడిలో..

భీంపూర్, నవంబర్ 27: భీంపూర్ మండల గుబిడి, తాంసి(కే) గ్రామాల్లో జాదవ్ అనిల్ యువసేన ప్రతినిధులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో యువసేన ప్రతినిధురలు ప్రవీణ్, అఫ్రోజ్, నితిన్ పాల్గొన్నారు.



తాంసి: తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలో..



తాంసి: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు